

సీ తా రా ము లు

# VEL PICTURES LTD.,

**MADRAS.**

# Seetha Kalyanam

*Supervised by :*

**P. V. Doss**

*Directed by :*

**Chitrapu Narasimha Rao**

| | | | |
|---|---|---|---|
| *Photograph* | *by* | ... | **Ramanoth.** |
| *Recording* | ,, | ... | **Biggs.** |
| *Settings* | ,, | ... | **Sekhar.** |

*Songs & Music by :*

**Master Penchaliah.**

వేలు పిక్చర్సు వారి

# సీతా కళ్యాణము

నందలి

పాత్రధారులు.

---

| | | |
|---|---|---|
| విశ్వామిత్ర | — | మాధవపెద్ది వెంకట్రామయ్య. |
| దశరథుడు | — | నెల్లూరు నాగరాజరావు. |
| శ్రీరాముడు | — | మాస్టరు కళ్యాణి. |
| లక్ష్మణుడు | — | నాగేశ్వరరావు. |
| గౌతముడు | — | మాస్టరు. సూరిబాబు. |
| జనకుడు | — | గోవిందరాజుల వెంకట్రామయ్య. |
| రావణుడు | — | తీగెల వెంకటేశ్వర్లు. |
| మారీచుడు | — | కృత్తివెంటి వెంకటసుబ్బారావు. |
| సుబాహు | — | లంక కృష్ణమూర్తి. |
| కౌసల్య | — | మిస్. శ్రీహరి. |
| కైకేయి | — | ,, రామతిలకం. |
| సుమిత్ర | — | ,, కోకిలామణి. |
| సీత | — | ,, రాజరత్నం. |
| అహల్య | — | ,, కమలాకుమారి. |



# Synopsis of Sita Kalyanam

Viswamitra is preparing for the performance of a great Yaga for the peace and prosperity of mankind. While he sits meditating, to carry it through successfully, as any such attempts were spoiled by Rakshasas who completely invest the neighbouring forests and wreck all such attempts, he finds great many Rishis horely-harassed by the evil deeds of Ravana and his minions are praying to the Lord Vishnu to free from their troubles. Vishnu appears before them and comforts them that he has already incarnated himself as the son of Dasaratha and he would surely end their troubles. They start to go to Yagasala when they are surrounded by Maricha and his gang. Cut to the quick by their bold replies, Maricha drags them to Ravana's court who is found enjoying his favourite dance. Learning from the Rishies of Viswamitra's yaga, he orders Maricha and Subahu to go at once and destroy the performance. Viswamitra informs his disciples of the harm contemplated by Ravana, which he has seen in his own vision and starts to Ayodhya seeking the aid of Rama.

In Ayodhya the three queens of Dasaratha are gathering flowers for the Puja of Kousalya. As it was time for the Puja, Sumitra and Kousalya go away leaving Kaikeyi to follow later with more flowers. At this time King Dasaratha comes and the conversation leads to Rama who has gone out for hunting. Dasaratha takes his departure to enquire if Rama has returned while Kaikeyi goes to join the other queens in Puja. There she finds Rama and Lakshmana coming and in order to make Rama stay at home she suggests that he be married soon. Dasaratha enters at this moment and approves what Kaikeyi has suggested.

Dasaratha is in his durbar when Viswamitra enters and asks the support of Rama for defending his yaga against the





Rakshas. Dasaratha at first is unwilling to send his son but on the advice of Vasishta he allows Viswamitra to take Rama and with him Lakshman also. Rama, Lakshman and Viswamitra had to cross various forests on their way to Yagasala. Rama and Lakshman feel the strain of long forest march and Viswamitra, to relive them of their fatigue initiates them in Bala and Athibala. They cross Sarayu where they meet the she-demon Thataka and Rama kills her. Viswamitra. pleased at the killing of Thataka, presents Rama with powerful arrows such as Agneyastram, Brahmastram and Nagastram etc.

At this time in Mithila, Sita is sitting in a swing, playing with her maids. Janaka enters and finds that Sita has come to such an age when her marriage cannot be postponed any longer. He consults with Sadanand and his minister and tells them of the incident that took place when Sita was young when she by herself lifted the Siva's bow to take hold of the ball with which she was playing and which strayed into the bow's support and of his vow to give Sita in marriage to that prince who could bend the mighty bow. On Sadanand's advice Janaka sends messengers to all the princes to come and try for the hand of Sita.

In the meantime, Viswamitra, Rama and Lakshmana reach the Yagasala and witness the great havoc done by Mareecha, Subahu and his followers Rama comforts the Rishis and protects the Yaga, bring down Subahu from the skies with one arrow, Mareecha with another hurls through the air into Setu, 300 yojana's off. While Viswamitra and the rishis are congratulating Rama on his victory, the messengers from Janaka comes and Viswamitra, Rama and Lakshman start to go to Mithila.

Mareecha, defeated and disheartened, reaches Ravana's court. Ravana hears of the defeat of his followers and vows dire vengeance on Rama. At this time another messenger from Janaka enters and informs him of the Swayamvara in Mithila.

Ravana s tarts to go to Mithila to try for the hand of Sita in his Viman am.

Viswamitra, Rama and Lakshman, on their way to Mithila, come across an old dilapidated Asram from which beautiful music is heard. When Rama enquires of th source of this music, Viswamitra tells him of the beautifu Ahalya and her transgressions, how she was cursed by her husband into a stone and how she is waiting for him, praying through her inner soul, to regain her old self again. Ran enters the hut and on the touch of his feet Ahalya comes back to life. Gautama enters at this moment and he and his wife entertain Rama and Lakshman, after which they depart.

In Mithila, suitors pour in from different places. Ravana comes in his pushpavimanam Rama comes accompanied by his brother and Viswamitra. Sita is standing in a balcony viewing the whole scene making her remarks about the various suitors. All the Kings are suitably received and taken to the big swayamvaram Hall. The big bow is brought and one by one the various kings try and fail. Janaka is dejected and at this moment at the instigation of Viswamitra, Rama attempts and in trying to bend the bow, breaks it to the great joy of Sita. Sita garlands Rama.

Word is sent to Ayodhya of the glad news where Dasaratha is found lamenting of the delay on the return of his favourite son. He at once orders that arrangements be made for going to Mithila, where the marriage of Rama and Sita as well as that of his three brothers, Bharatha, Lakshman and Satrugna is performed in great pomp. Devas bless the marriage and pour flowers at the union of Rama and Sita from heavens.

OM.

USE **JEEVAMRUTHAM**

**FOR HEALTH & STRENGTH**

# సీతాకల్యాణము.

## కథాసంగ్రహము.

---

లోక కల్యాణమునకై విశ్వామిత్ర మహర్షి ఒక గొప్ప యాగమును చేయబూని ఋషివర్యుల కెల్లరకును ఆహ్వానము లంపెను. తన యాగ నిర్వహణమునుగూర్చి యోచించుటకై సమాధియందు గూర్చుండి ఆ ప్రాంతమునందే చరించుచుండెడి రాక్షస సమూహములు యెట్లు తాపసుల పరాభవించుచున్నదియు, ఆ బాధల నివర్తికై వారెల్ల రెట్లు శ్రీ మహావిష్ణువును ప్రార్థించుచున్నదియు, విష్ణువు వారికి ప్రత్యక్షమై ఎట్లు అభయ ప్రదానమొసంగినదియు, యాగమున కగుడెంచుచున్న ఋషులు మారీచునిచే ఎట్లు రావణ దర్బారున కీడ్చుకొని పోబడినదియు, విశ్వామిత్రుని యజ్ఞవృత్తాంతమును ఆ తాపసవర్యుల మూలమున గ్రహించి యేతత్ యజ్ఞమును ధ్వంసమొనర్ప రావణుడెట్లు మారీచ సుబాహుల నంపినదియు, విశ్వామిత్రుడు యోగదృష్టియందు పరికించి యజ్ఞ సంరక్షణార్థము శ్రీరామచంద్రుని తోడ్తెరనయోధ్యా నగరమునకు పయనమయ్యెను.

అయోధ్యలో దశరథుని మువ్వురు పత్నులును ఉద్యానవనమున పూజా పుష్పముల నేరుచు, దైవపూజకు వేళయగుటచే కౌసల్యా సుమిత్రలు కైకేయిని పుష్పముల తెమ్మని పూజా మందిరమున కరిగిరి. కైక పుష్పముల గోయుచుండ వన విహారమునకై యేతెంచిన దశరథు డామెను గలసుకొనెను. వారిమాటల సందర్భమున వేటకేగిన శ్రీరాముడింకను రాలేదని గ్రహించి ఆతని రాకనుగూర్చి విచారించుటకై దశరథు డేగెను. కైకేయి తన సపత్నుల కలసుకొనుటకై పూజా మందిరమున కరగెను. ఇంతలో రామ లక్ష్మణులు వేటనుండి యేతెంచిరని మువ్వురు తల్లులును పుత్రులను ముద్దాడుచుండ దశరథు డచ్చటికేతెంచి శ్రీరామునికి కళ్యాణము చేయవలయునని నిర్ధారణ చేసెను.

---

జీవామృతము - బలహీనతకు కల్పతరువు.

దశరథుడు దర్బారునం దుండగా విశ్వామిత్రు డరుదెంచి తానొనర్ప బోవు మహాకార్యమును రాక్షసబారినుండి సంరక్షించుటకు శ్రీరాము తనతో బంపుమని కోరెను. పుత్ర మోహాంధుడగు దశరథుడు పుత్రునంపుటకు వెనుకాడెను గాని వసిష్ఠు నానతి మీరలేక రామలక్ష్మణులను విశ్వామిత్రునితో బంపెను.

అంతఃపురమున అతి సుకుమారమున బెరిగెడి రామలక్ష్మణులు అడవులందు నడచుటచే కలిగిన బడలికనుచూచి విశ్వామిత్రుడు వారలకు బలాతిబల విద్యల నుపదేశించి తత్ మార్గాయాసమును బాపెను. తదుపరి సరయూనదిని దాటి విశ్వామిత్రునితో రామలక్ష్మణులు తాటకావనము జేరిరి. అచ్చట విశ్వామిత్రుని ఆజ్ఞచే తాటకిని వధించెను. తాటక సంహారమున కచ్చెరువంది శ్రీరామునకు మహర్షి నాగ, ఆగ్నేయ, బ్రహ్మాది, మహాస్త్రముల ప్రసాదింప యాగశాలోన్ముఖులైరి.

జవ్వనియగు సీత ఉద్యానవనమునం దూగు టుయ్యెలపై నూగుచుండ జనకు డామెంగాంచి సీతకు యుక్తవయస్సు వచ్చినదని గ్రహించి ఆమెకు కళ్యాణ మొనర్పవలయునని నిశ్చయించుకొనెను. మంత్రులతో సీత తన బాల్యమున ఆటలనాడుచు హరధనువు నెత్తినసంగతిని చెప్పి, ఆధనస్సు వంచినవారికి తనకూతు నిచ్చి వివాహ మొనర్తునని యాహ్వానముల దేశదేశములకు పంపెను.

విశ్వామిత్ర యాగభంజనమునకై మారీచ సుబాహు లరుదెంచి విశ్వామిత్రాశ్రమమును సర్వనాశన మొనరించి పోయిరి. విశ్వామిత్రుడు రామలక్ష్మణులతో నరుదెంచుచుండ రాక్షసబారినుండి తప్పించుకొనిన ఋషులందరు ఏతెంచి యాతని పాదములపై బడిరి. శ్రీరాముడు వారల కభయ ప్రదాన మొసగి వారిని రాక్షస బారినుండి తప్పించుటకు కంకణముం దాల్చెను. జయధ్వనులతో రాముడు విశ్వామిత్రాశ్రమముం జేరెను. విశ్వామిత్రుడు తన యాగమును ప్రారంభించెను. శ్రీరాముడు లక్ష్మణునితో యాగమును గాయుచుండెను.

యాగ మారంభమగుట మారీచ సుబాహులుంచూచి దాని నాశన మొనర్ప తలపడిరి. సుబాహుడు తన యనుచరులతో యాగమంటపముపై





బడ నుద్యుక్తు డయ్యెను. శ్రీరాముడు తన ఆగ్నేయాస్త్ర మహిమచే యాగ మంటపము చుట్టును అగ్నిని ప్రజ్వలింపజేసి సుబాహుని రిక్త మనోరథుని చేసెను. మారీచుడు సుబాహు నిందించుచు మరల తనవారితో కలసి అన్ని వైపులనుండి యాగమును ముట్టడించెను. మహిమోపేతుడగు శ్రీరాముడు అన్ని వైపులను తానై రాక్షసుల దునుమాడెను. విఫల మనోరథులైన మారీచ సుబాహులు ఆకసమునకేగి మద్యమాంసముల గ్రుమ్మరింప సమకట్టిరి. శ్రీరాము డదిగాంచి తన అస్త్రవిద్యా నైపుణిచే యాగమంటపమునకుపైన వలయాకారముగా నొక కప్పును (బాణ సంచయము) కల్పించెను. చివరకు రాక్షస మాయలచే విసికి రాముడు ఒక బాణమున సుబాహునుచంపి వేరొక బాణమున మారీచుని సముద్రమున బడునట్లు కొట్టెను.

యజ్ఞము నిర్విఘ్నముగా కొనసాగినందులకు శ్రీరాముని పొగడుచుండ మిథిలా నగరమునుండి యాహ్వాన మేతెంచ రామలక్ష్మణులతో కలసి విశ్వామిత్రుడు మిథిలకు పయనమయ్యెను. మార్గమధ్యమున శ్రీరామ పాదధూళిచే రాయియై పడియున్న అహల్య శాపవిమోచన మొందెను. రామలక్ష్మణులు గౌతముని ఆతిథ్యమును స్వీకరించి మిథిలకేగిరి.

సీతా స్వయంవరమున కనేక రాజు లేతెంచిరి. ఒక్కరును శివధనస్సును కదల్ప జాలరైరి. శ్రీరాముడు విశ్వామిత్రుని ప్రోత్సాహముచే శివధనుర్భంగమొనర్చి జానకిచే వరింపబడెను.

పుత్రులరాకకై అతి కుతూహలమున ఎదురుచూచుచుండెడి దశరథ రాజేంద్రునకు జనకరాజేంద్రు డాహ్వానమును బంపెను. శోకాబ్ధి మునింగిన దశరథుడు సంతోష సాగరమున మునింగెను. అయోధ్యా నగరమంతయు సీతారామ కళ్యాణ మహోత్సవమును తిలకించుటకు మిథిలకు జనెను. మిథిలయందు రామలక్ష్మణ భరత శత్రుఘ్నులకు సీతా ఊర్మిళ మాండవీ శ్రుతకీర్తులనిచ్చి జనకరాజు అతి వైభవముగా వివాహ మొనర్చెను. దేవతలు పుష్పవర్షమును గురిపించిరి. సీతారాములు లక్ష్మీ విష్ణువులై ఎల్లరను ఆశీర్వదించి సంతుష్టులంగావించిరి.

ఓం

ఓమ్.

# సీతాకల్యాణము.

## పాటలు.

### —: ప్రార్థన :—

కిదార్ - దాద్రా.

పల్లవి: భక్తపోషిణే - శక్తిప్రదాయనే ముక్తిసంధాయనే భక్త.

అనుపల్లవి: దీనావనాపరాయణాయ మధురభాషిణే

పరాత్పరాయతే గుహాయ భవ్య కారిణే భక్త.

చరణము: ప్రణవస్వరూపిణే ప్రేమైకదాయనే

నమోస్తుకార్తికేయ సుబ్రహ్మణ్య రూపిణే భక్త.

### నాట్యము.

### రావణ దర్బార్.

కురంజీ - ఆదితాళము.

పల్లవి: శివదీక్షాపరురాలనురా నే శివ.

అనుపల్లవి: శీలమెంతైన విడువజాలనురా నే శివ.

చరణము: శివశివ గురునాజ్ఞా మీరను రా నే

శ్రీ వైష్ణవుడంటే చేరనురా నే శివ.

### కౌసల్య, సుమిత్ర, కైక. డైలాగు.

కిదార్ - త్రితాల్.

పల్లవి: వనకుసుమ పరిమళంబు

వర్ణింపగా తరంబె యీ వన.

జీవామృతము దేహపుష్టి నిచ్చును.



అనుపల్లవి: మల్లెలు మొల్లలు మరివిరజాజులు

సల్లలితంబై యానంద మొసగు వన.

చరణము: పనస ఖర్జూర జంబుజంబీర

ఫలవృక్ష సమితి నలరారెడు యీ

వనతరువులపై శుకపిక నికరపు

నినదంబులు వీనుల విందొనర్చు వన.

2. పల్లవాధరుల యుల్లము రంజిల్లగ

పరిమళమగు మలయ మారుతము

మెల్లన వీచుచు వల్లరులకు

విటపప్రసార పద్ధతి నొసంగు యీ వన.

### కైక.

భ్యాగ్ - త్రితాల్.

పల్లవి: వివిధ పరిమిళిత సుమములగాంచుమ

అవిరళమగు ఆనంద మొసంగెడు వివిధ.

అనుపల్లవి: నవయౌవ్వన శోభావికసితమై

ప్రవిమల కాంతుల నలరారెడు యీ వివిధ.

సాకి: సుగుణ సంపత్తిగల మానవునకు

దుర్గుణము గలిగినటులా

పొగడగన్ తగు గులాబీ మొక్కలకు

వాడిగల ముల్లు సృజించె నిటులా వివిధ.

చరణము: రఘుకుల భూషణుడగు మనరాముని

పోల్కినిగల నలకల్వల గనుమా వివిధ.

### కౌసల్య.

సరస్వతి - ఆదితాళము.

పల్లవి: నిరాదరణ మేలా అంబ

వరాలొసగి పరిపాలింపవేలా నిరా.

జీవామృతము కంఠపుష్టి కలిగించును.

అనుపల్లవి: పరాత్పరివి నీవేయని పొరలిడ
పరాకేల పరమభక్త పోషిణి  నిరా.
చరణము: సురాసురులకైన నీమహిమగన
తరంబె నినుబొగడ నెంతదానను
హరిహరాదులును నినుగొల్తురు గద
బిరాన బ్రోవుము సరోజలోచని  నిరా.

## శ్రీ రా ము డు .

యమన్‌కళ్యాణి - త్రితాల్.

పల్లవి: ప్రేమా ! మహిమమున్ తెలియగన్
తరమగునా జగతిన్  నిజ  ప్రేమా.
అనుపల్లవి: పరిపూర్ణంబౌ ప్రకృతినిగనగన్
పరమేశ్వరు లీలల నేమందున్  ప్రేమా.
చరణము: ఫలపుష్ప భరితమై యలరారుచు
కిలకిల లాడెడు శుక పికరవములు
సలలితమగు కాసారంబులతో
నిలయంబగు కాంతారమునందలి  ప్రేమా.

## సీత, చెలులు - డైలాగ్.

భ్యాగ్ - త్రితాల్.

పల్లవి: చెలియా పరిమళమిళిత సుమములచె
విలసితమౌ డోలిక నూపదమా  చెలియా.
అనుపల్లవి: జలజాక్షుల కాన దభరితమై
యలరారుచునుండెడు యీవనమున  చెలియా.
చరణము: అళికుల నినదము లతిమధురములై
సలలితమగు హృదయముల తరించున్
కిలకిల లాడెడు శుకపిక రవములు
తరుశాఖలపై గుమిగూడెనుగా
పరవశతను బాడన్ దొడగెనుగా  చెలియా.

జీవామృతము నూతనశక్తిని ప్రసాదించును.



## సీత.

ఆనందభైరవి - త్రితాల్.

పల్లవి: ఆనందమై యలరారుచుండెన్
ఘనతరులపై కోకిల కూయుచుండెన్  ఆనంద.
అనుపల్లవి: మృదుమధురమౌ సుధ లొలుకుచుండెన్
మదవతుల కెంతో మది ఝల్లుమనగన్  ఆనంద.
చరణము: వనకుసుమములు పరిమళమిళితములై
వనితల మనసుల కానందములై
వనవిహారులకు కడుమోదములై
వినుతింపగా తరమె సుమవనమున  ఆనంద.

## శ్రీ రా ము డు .

యమన్‌జిల్లా - త్రితాల్.

పల్లవి: అరిజన విజయులమై అరుదెంతుము
సెలవొసగుము జనకా దయనుగని  అరి.
అనుపల్లవి: పురహరాదు లేతెంచిన వెరతుమె
కరమున కోదండమును ధరించిన
ధరపై శౌర్యసుధీవరు లెవరన
దశరథనందనులే యనవలదె  అరి.

## శ్రీ రా ము డు .

బహార్ - త్రితాల్.

పల్లవి: చోద్యమేమి స్వామి
యీ కాననంబు గనగన్
హృద్యతన్ గూర్చున్  చోద్య.
అనుపల్లవి: ఆద్యంతంబౌక రీతిగనుండెన్
సాధ్యముగానుండెన్ వర్ణింపంగన్  చోద్య.

జీవామృతము - బలహీనతకు కల్పతరువు.

## మారీచ సుబాహులు.

భూప్ - త్రితాల్.

పల్లవి: ప్రళయకాల భైరవ వాకృతులమై
విలయంబుగ మునులన్ వధియింతము ప్రళయ.

అనుపల్లవి: త్రిభువనముల రావణ బ్రహ్మయన
శబాసను నటుల జేయగ వలదా ప్రళయ.

చరణము: రక్తమాంస మలమూత్రంబులతో
యుక్తిచే యాగ మంతమొనర్తము
భక్తులమని విఱ్ఱవీగు మునులను
బడద్రోసి నోటరక్తము బోతము ప్రళయ.

## శ్రీరాముడు.

దర్బారీకానడమిశ్ర - లక్ష్మీతాల్.

సంకీర్ణజాతి త్రిపుట - 13 అక్షరములు.

పల్లవి: మానీంద్రనాదు పూర్వపుణ్యమున
మీసేవల భించెన్ మా.

అనుపల్లవి: ఘనమగు దివ్యాస్త్రముల నొసగుటచె
తనువు ధన్య మయ్యెన్ మా.

చరణము: వనప్రాంతంబునగల మహనీయుల
కనులగాంచ నయ్యెన్
మనమున నానందం బయ్యెన్ మీ
మహిమ తెలియ తరమ మా.

## అహల్య.

జోన్‌పురి - త్రితాల్.

పల్లవి: సర్వేశ్వరా నను బ్రోవగ రావా సర్వే.

అనుపల్లవి: నిర్వికార గుణా నిర్గుణాత్మకా సర్వే.

జీవామృతము నరములకు బలము నొసంగును.



చరణము: కరివరదుడవని బిరుదు వహించిన
పరమపురుష నీమరుగు జొచ్చితిని
అరమరలేటికి సరగున బ్రోవగ
వరకృపారసము బరపుము నాపై సర్వే.

## అహల్య.

దర్బారీ కానడ - రుద్రతాల్.

మిశ్రజాతిఅట - 18 అక్షరములు.

పల్లవి: పరబ్రహ్మ సచ్చిదానంద
పరమపురుష పతితపావన
పరంజ్యోతీ స్వరూపుండ వీవె పర.

అనుపల్లవి: పురాణ పురుషుండవు నీవని
పరిపరి విధముల నిను వేడగ
పరాకువిడి వేగమె నను బ్రోచిన పర.

చరణము: ఆదిమధ్యాంత రహితుండవు
వేద వేదాంత విదితుండవు
సాధుజనుల బ్రోచెడి బిరుదముగల పర.

2. వేదములను పరిపాలింపగ ఆదిమూర్తివైతివి గాదా
బాధపడెడు కరిమొర విని మకరిని వేగమె ద్రుంపగ లేదా
ఆదరించి ధ్రువు బ్రోవగలేదా
సదమల కరుణాంతరంగ ప్రకాశమూర్తివి నీవే కాదా
సాదరమున భక్తుడైన ప్రహ్లాదుని రక్షింపగ లేదా
సుదతినని హృదయమున దయగనిన పర.

జీవామృతము అత్యుత్సాహము నొసగును.

## గౌ త ము డు .

భీన్ఫలాస్ - త్రితాల్.

పల్లవి: రఘు రామ నామ స్మరణామృత పానమె
కామిత ఫలదాయక మౌగా రఘు.

1. సంసార దుఃఖసాగరము తరింపగ
నావికయైయలరారు గదా
2. పరమాత్మని సంకల్పము కనుగొన
పరమేష్టికైనను తరమగు నా
3. ఆశా పిశాచ మోహాంధులరై
అవనిన్ తరింప మార్గము గనకే
4. మలమూత్ర మాంస సంజనితంబౌ
మాయా శరీరమని తలపరుగా
5. కామక్రోధ మద మాత్సర్యములచే
కాలుని బాధల కెర యౌదురుగా రామ.
6. ధనధాన్య పుత్రమిత్రుల కనుగొనగా
తమదేయని మదిభ్రమతురుగా
7. తనువువిడచి జీవాత్మ డరుగగా
తలవాకిట బడవైతురుగా (తన)
8. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుని
అనుదినమును స్మరియింపుడికన్ రఘు.

## సీ త .

భ్యాగ్ - త్రితాల్.

పల్లవి: మానసచోర సుధీర మా.
అనుపల్లవి: కనులారగ నిను గాంచితరించితి మా.

జీవామృతము దేహపుష్టి నిచ్చును.



చరణము: నవయవ్వన సుకుమార శరీరా
ముఖజిత శశిమదనాకారా
సమరరంగ భుజ సాహస వీరా
రమణీమణి మానస సంచారా మా.

## భ టు లు .

## శి వ ధ ను వు ను తె చ్చు ట .

మాండ్ - త్రితాల్.

పల్లవి: జయజయ మహేశా జయపార్వతీశా
జయజయ మహాదేవ భక్తజన పోషా జయ.
అనుపల్లవి: గణపతి కుమార సుతులను గన్నతండ్రీ
అనయంబు నీనామమును దలతుమండీ జయ.
చరణము: వెండికొండలపైని వెలగారు స్వామీ
మండి తాఖిల లోకములనేలు స్వామీ జయ.

## సీ త .

అఠాణ - త్రితాల్.

పల్లవి: శ్రీనాథా! తరించితి నీ కృపచేతనె గాదా శ్రీనాథా.
అనుపల్లవి: సుకుమార కారా
సుకుమార కారుణ్ణ ధీరుణ్ణ కోరంగణ్ణ
మదిగల కోరిక దీరెణ్ణ శ్రీనాథా.

జీవామృతము కండపుష్టి కలిగించును.

## కైక.

మిశ్రకాఫి - త్రితాల్.

పల్లవి: ప్రాణనాధ యేటి కిటులన్
చింతనొందగన్ తగునా ప్రాణ

అనుపల్లవి: సాధుజన బాధవినవా
గాధినందనున్ మహిమగనవా
విదితాత్ములైన ప్రియసుతులన్
సదయాత్ముడు ముని వీక్షింపుచు నుండన్
ఖేద మేటికీ నాధా ఖేద మేటికీ నా ప్రాణ.

చరణము: సుతులకై వగవనేలా
సతత ధర్మ పరిపాలా
పతితులన్ గూర్చి ప్రియసుతులూ
క్రతు సంరక్షణ మైనంతనె యిటరారా
భీతి యేటికీనాధా భీతియేటికి నా ప్రాణ.

## మంగళము.

యమన్ - త్రితాల్.

పల్లవి: రామజయతు జయరాజిత శ్యామా రామా.
అనుపల్లవి: అమర మునివినుత ఆ శ్రిత వంది త రామా.
చరణము: దాశరధే శుభ దాయక నామా
రఘుకుల సోమా రాక్షస భీమా
కమలనయన కరుణాకర శ్రీరఘు రామా.

———

జీవామృతము నూతనశక్తిని ప్రసాదించును.



# VEL PICTURES

LTD.

# SITA KALYANAM

SONGS

AND

SYNOPSIS

వెల 0-0-3.

(Copy Right Reserved)